క్లుప్తంగా

వైరా రిజర్వాయర్‌ను సాగర్ జలాలతో నింపాలి



కలెక్టరేట్ వద్ద అఖిలపక్షం నాయకులు

వైరా: వైరా రిజర్వాయర్ ఆయకట్టు కింద పంటలు ఎండిపోతున్నాయని రిజర్వాయర్‌ను సాగర్ జలాలతో నింపాలని కోరుతూ అఖిల పక్ష నాయకులు మంగళవారం కలెక్టర్ వీపీ గౌతమ్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు అఖిల పక్ష నాయకులు వైరా రిజర్వాయర్ కింద ఉన్న పంటల పరిస్థితిని విన్నవించారు. దీనిపై కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, నాయకులు బొంతు రాంబాబు, శీలం వెంకటనర్సిరెడ్డి, తోట నాగేశ్వరరావు, యమాల గోపాలరావు, ఏదునూరి సీతారాములు, పారుపల్లి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్‌పీ సత్తుపల్లి అభ్యర్థిగా బసవయ్య



తల్లాడ: ధర్మసమాజ్ పార్టీ(డీఎస్‌పీ) సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిగా మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన మేడి బసవయ్యను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ ప్రకటించారు. ఈ మేరకు మంగళవారం బసవయ్యకు ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా బసవయ్య మాట్లాడుతూ... తనని ఆదరించి, ఓట్లేసి గెలిపించాలని కోరారు.

పాపన్నగౌడ్ ఆశయ సాధనకు కృషి

తల్లాడ: సర్దార్ పాపన్న గౌడ్ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సర్దార్ పాపన్న గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల గోప్పయ్యగౌడ్ అన్నారు. మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ నెల5న కోట మైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో జరిగే సంఘ సమావేశంను విజయవంతం చేయాలని కోరారు.

దివ్యాంగుడిపై దాడి అమానుషం

తల్లాడ: దివ్యాంగుడిని అవమానించి దాడి చేసిన బొల్లెపోగు రాములుపై చట్ట రీత్యా తగు చర్య తీసుకోవాలని దివ్యాంగుల సంఘం తల్లాడ మండలాధ్యక్షులు మోదుగు కృష్ణ అన్నారు. మండలంలోని మిట్టపల్లి గ్రామంలో మంగళవారం మేడి నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు దాడికి గురైన దివ్యాంగుడు మాగంటి వెంకటేశ్వర్లును సంఘం సభ్యులు పరామర్శించారు. యన్నం సీతమ్మ, బూరుగు లాలు, జీవన్, రవి, నరసింహా, సత్యనారాయణ, ప్రసాద్, కృష్ణవేణి, నిర్మల, శ్రీను పాల్గొన్నారు.

ఏపీ మాజీ సీఎంకు బెయిల్‌పై హర్షం

కల్లూరు: ఏపీ మాజీ సీఎం చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు కావడంపై సత్తుపల్లి ఎమ్మెల్యే వెంకటవీరయ్య హర్షం వ్యక్తం చేశారు. కల్లూరులో మంగళవారం స్వీట్లు పంపిణీ చేయగా జెడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు. ఇక టీడీపీ, కాంగ్రెస్ ఆధ్వర్యాన వేర్వేరుగా సంబరాలు జరుపుకోగా పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

వైరా: ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం వైరాలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ వైరా అధ్యక్షుడు రాయపూడి శ్రీను జెండా ఆవిష్కరించారు. నాయకులు గోపాలరావు, జి అశోక్, వెంకటి, కృష్ణ పాల్గొన్నారు.

అధికారంలోకి రాగానే ఆరుగ్యారంటీలు అమలు

బోనకల్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను అమలుచేసి తీరుతామని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గాలి దుర్గారావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశారన్నారు. ఈ సమావేశంలో నాయకులు కర్నాటి రామకోటేశ్వరరావు, ఎర్రంశెట్టి సుబ్బారావు, హేమాన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరం

వైరారూరల్: మండలంలోని వల్లాపురంలో గ్రామంలో మంగళవారం డాక్టర్ కిషోర్ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. గోపాలమిత్ర సూపర్‌వైజర్లు టి.లక్ష్మణచారీ, తుమ్మల వెంకటేశ్వరరావు, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్లు బి. రామలింగస్వామి, వి.సురేష్, ప్రకాష్, ఎం. ప్రసాద్, రామకుమారి, గోపాలమిత్రులు షేక్. ఖాసీంసాహెబ్, జి. నరేష్, వెంకయ్య, డి. శేషగిరిరావు, షేక్. సుభానీ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆహ్లాదం.. బహుదూరం!

గ్రామాలకు దూరంగా పల్లెప్రకృతి వనాలు

- నిరుపయోగంగా మారుతున్న వైనం
- రూ.లక్షలు వెచ్చించినా దక్కని ఫలం
- దృష్టి సారించని అధికారులు



ఓ ప్రైవేట్ వెంచర్‌లో ఏర్పాటు చేసిన అమ్మపాలెం పల్లె ప్రకృతివనం

కొణిజర్ల: గ్రామాల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రజలు సేద తీరాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనాలు నిరుపయోగంగా మారుతున్నాయి. గ్రామాల మధ్య లేదా గ్రామ శివారులో ఏర్పాటు చేయాల్సిన ప్రకృతి వనాలు స్థలాల కొరత పేరుతో అటు అధికారులు, ఇటు ప్రజా ప్రతినిధులు ముందు చూపు లేకుండా గ్రామాలకు దూరంగా ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు వీటిని వినియోగించడమే లేదు. లక్షలు వెచ్చించి నిర్మించిన ప్రకృతి వనాలు నిరుపయోగంగా మారడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. ప్రకృతి వనాలు ప్రజల ఆదరణ కోల్పోయి వృథాగా మారిపోతున్నాయి.

నెరవేరని లక్ష్యం...

కొణిజర్ల మండలంలో మొత్తం 27 గ్రామ పంచాయతీల్లో ప్రకృతివనాలు ఏర్పాటు చేవారు ప్రకృతి వనాలు ఏర్పాటుకు కనీసం అర ఎకరం నుంచి ఒక టిన్నర ఎకరాల వరకు స్థలాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సూచించడంతో సమస్య వచ్చింది. గ్రామాల్లో ఎక్కడా ప్రభుత్వ స్థలం లేదు. దీంతో తనికెళ్ల పంచాయతీలో ప్రాథమిక పాఠశాలలో, కొణిజర్లలో పీహెచ్‌సీలో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల లోపు సాయంత్రం 5 గంటల తర్వాత వాటికి తాళాలు వేసి ఉండటంతో ప్రజలెవరూ ప్రకృతి వనాల్లోకి వెళ్లే పరిస్థితి లేదు.

గేటు దాటనివ్వని వెంచర్ నిర్వాహకులు..

అమ్మపాలెం పంచాయతీలో ప్రభుత్వ స్థలం లేక ఒక ప్రయివేట్ వెంచర్ వారు ఇచ్చిన గ్రీన్‌ఫీల్డు స్థలంలో ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. దీనిలోకి కూడా గ్రామస్తులు వెళ్లే పరిస్థితి లేదు. పైగా ఇది గ్రామానికి దాదాపు 5 కిలో మీటర్ల దూరం ఉంది. బోడియా తండా, పెద్దగోపతి పంచాయతీల పల్లెప్రకృతి వనాలను ఊరికి దూరంగా ఎన్ఎస్‌పీ కాల్వ కరకట్టలపై ఏర్పాటు చేశారు. గుబ్బగుర్తిలో గుట్టపక్కన, అంజనాపురం ప్రకృతి వనం ఊరికి దూరంగా గద్దలగూడెం రోడ్డులో ఏర్పాటు చేశారు. చిన్నమునగాల పంచాయతీలో ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కల వల్ల పిల్లలకు దుద్దుర్లు వస్తున్నాయని గ్రామస్తులు చెట్లన్నీ నేల మట్టం చేశారు. దీంతో అక్కడ ప్రకృతి వనం లేకుండా పోయింది. గోపవరం , లింగగూడెం, మల్లుపల్లి, రామనరసయ్యనగర్, తుమ్మపల్లి, అన్నవరం, తీగలబంజర, సాలెబంజర పంచాయతీలలో కూడా ఊరికి దూరంగానే ప్రకృతి వనాలున్నాయి. లింగగూడెం పంచాయతీ ప్రకృతి వనం ప్రయివేట్ వెంచర్‌లో ఏర్పాటు చేయడం వల్ల సదరు వెంచర్ నిర్వాహకులు గేటు కూడా దాటనీయడం లేదు.



అడవిని తలపిస్తున్న అంజనాపురం ప్రకృతివనం

అన్నీ తక్కువ స్థలాల్లోనే..

ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీసం అర ఎకరం స్థలంలో ప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయాలి, కానీ స్థలాల కొరత వల్ల 5 గుంటల నుంచి 10 గుంటల వరకు స్థలంలో మాత్రమే ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. మల్లుపల్లిలో అయితే చెరువు కట్టపై అతి చిన్న స్థలంలో ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. దీనికి తోడు గతేడాది కాలంగా మొక్కల పెంపకంపై పర్యవేక్షణ లేక వనాలు అడవులను తలపిస్తున్నాయి. ప్రజలు సౌకర్యార్థం ఏర్పాటు చేయాలనుకున్న పల్లె ప్రకృతి వనాలు నిరుపయోగంగా పడి ఉంటున్నాయి. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు సైతం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటంతో నిరుపయోగంగా మారిపోయాయి.

ఎందుకూ పనికి రావడం లేదు



పల్లె ప్రకృతి వనాలు ఎందుకూ పనికిరావడం లేదు. ఊరికి దూరంగా ఉండడంతో అటు వైపు ఎవరూ పోవడం లేదు. కొందరు సర్పంచ్‌లకు పనులకు సంబంధించి బిల్లులు రాలేదు. దీంతో వాళ్లూ పట్టించుకోవడం మానేశారు. అధికారులు స్పందించి పర్యవేక్షిస్తే బాగుంటుంది.

– సైదులు, ఉప్పలచలక

స్థలాలు దొరకకపోవడంతోనే...



గ్రామాల్లో ప్రభుత్వం నిర్దేశించిన మేరకు స్థలాలు దొరకపోవడంతోనే గ్రామ శివారులో పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేయడం జరిగింది. అయినప్పటికీ పంచాయతీ కార్యదర్శులు నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ప్రకృతి వనాలను వినియోగంలోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తాం.

– కె.మహాలక్ష్మి, ఎంపీడీఓ, కొణిజర్ల

ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి



ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసులు

చింతకాని: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని వైరా సీఐ సాగర్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని చింతకాని, రామకృష్ణాపురం గ్రామాల్లో పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేందర్, సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ కేశవన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సొసైటీలో సభ్యత్వం తొలగింపు అన్యాయం

కారేపల్లి: మత్స్యశాఖలో దళారులు చేరి కావాలని మత్స్య సొసైటీ నుంచి తమ సభ్యత్వాలు తొలగించడం అన్యాయమని గేటుకారేపల్లి, రామకృష్ణాపురం గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సభ్యత్వాలు కొనసాగించాలని కోరుతూ మంగళవారం సింగరేణి తహసీల్దార్ వంకాయల సురేష్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ.. సంబంధిత అధికారులు చొరవ చూపి తమ సభ్యత్వాలను కొనసాగిస్తూ, చెరువులను అప్పగించాలని వారు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు పిట్టల సత్యనారాయణ, అడప వీరయ్య, పెద్ద వెంకన్న, పిట్టల వెంకటేశ్వర్లు, చిన్నవెంకన్న, రామకోటి, నారాయణ, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు పట్టం

వైరా: బీసీలకు బీజేపీ పెద్ద పీట వేస్తుందని, అందుకు నిదర్శనమే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీని సీఎంని చేస్తామని కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్‌షా ప్రకటించడమే అని బీజేపీ నాయకులు అన్నారు. వైరాలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్ రాథోడ్ మాట్లాడగా నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు, బండారు నరేష్, పవన్ నాయక్, భద్రయ్య, మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ



పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర, తదితరులు

సత్తుపల్లిటౌన్: స్థానిక జేవీఆర్ పార్కు ఎదురుగా గల శ్రీహరిహరాత్మజ అయ్యప్పస్వామి ఆలయంలో సోమవారం రాత్రి మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు రాముడుగు గురు ప్రసాదాచార్యులు, ఉప్పల ప్రవీణ్‌కుమార్ శాస్త్రీ, అర్చకులు వెంకట సురేష్ ఆధ్వర్యాన పూజలను నిర్వహించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కూసంపూడి మధులతో పాటు డాక్టర్ మట్టా రాగమయి వేర్వేరుగా పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు దోసపాటి అమరలింగేశ్వరరావు, వందనపు సత్యనారాయణ, శ్రీనివాసరావు, గుండు ఉమామహేశ్వరరావు, సోమేశ్వరరావు, నవ్య శ్రీను, పోలిశెట్టి శివకుమార్, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి

తల్లాడ: కల్లూరులో నేడు(బుధవారం) జరగనున్న సీఎం కేసీఆర్ బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతూ తల్లాడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గడప గడపకు బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కల్లూరు సభకు భారీ సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లాలని కోరారు. వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జీవీఆర్, ఉప సర్పంచ్ గుండ్ల వెంకటి, ఎస్.కె.ఈసూబ్, తేళ్లూరి రఘు, మహేష్, శివ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

కొణిజర్ల: సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ వారోత్సవాల సందర్భంగా మండలం తనికెళ్ల సమీపంలోని విజయ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పీఐడీపీఐ అనే అంశంపై పవర్ గ్రిడ్ ఆఫ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పండితాపురం వారు విద్యార్థులకు విజిలెన్స్ కమిషన్‌పై అవగాహన కలిపించడం కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పవర్‌గ్రిడ్ ఏఈలు రాకేష్, ఉదయ్, ప్రిన్సిపల్ జి జాన్ బాబు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎంపీపై దాడి హేయం



సత్తుపల్లి: మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

సత్తుపల్లి: దుబ్బాక బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్తా ప్రభాకర్‌పై దాడి చేయటం హేయమైన చర్య అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ నాయకుడు గొర్ల సంజీవరెడ్డి అన్నారు. సత్తుపల్లిలోని బీఆర్ఎస్ ఎన్నికల క్యాంప్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ గుండాయిజం చేస్తూ ఈ ఎన్నికలను రక్తసిక్తం చేయాలని ప్రయత్నిస్తుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు ఎస్‌కె రఫీ, మల్లూరు అంకమరాజు, చల్లగుండ్ల కృష్ణయ్య, నరుకుళ్ల శ్రీను, గాదె నర్సింహారెడ్డి, బి.రాము, మరికంటి శ్రీను పాల్గొన్నారు.


కారేపల్లి: ప్రభాకర్‌పై దాడిని మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో నాయకులు తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, జెడ్పీటీసీ వాంకుడోతు జగన్‌నాయక్, వైఎస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, హన్మకొండ రమేష్, నర్సింగ్ శ్రీనివాసరావు, ఉన్నం వీరేందర్, బద్దూలాల్, గౌసుద్దీన్, బాణోతు కుమార్, భూక్యా చందూనాయక్, కరణ్‌సింగ్, రోషయ్య, నాగరాజు, కోటి పాల్గొన్నారు.

చింతకాని: ప్రభాకర్‌రెడ్డిపై దాడిని ఖండిస్తున్నట్టు బీఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తిపై చట్టరీత్యా కఠిక చర్యలు తీసుకోవాలని కోరారు.


వాహనాల తనిఖీ

ఏన్కూరు: ఎన్నికల తనిఖీల్లో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం మంగళవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అధికారి నవీన్ మాట్లాడుతూ... ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం ఇతరత్రా తరలించే వారిపై నిఘా పెట్టినట్లు తెలిపారు.

ఘనంగా రాష్ట్రీయ ఏక్తా దివాస్



సత్తుపల్లిరూరల్: పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కమాండెంట్



ఏన్కూరు: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సత్తుపల్లిరూరల్: మండల పరిధిలోని గంగారం 15వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం రాష్ట్రీయ ఏక్తా దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కమాండెంట్ పి.వెంకట్‌రాములు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞను చేయించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సహాయ దళాధిపతులు ఆర్.నాగేశ్వరరావు, కళాశాలల యాజమాన్యలు, విద్యార్థులు, అధికారులు, పాల్గొన్నారు.

ఏన్కూరు: జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. సీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటామ్మ, హెచ్‌ఎం జయ, సీఆర్‌పీ కృష్ణప్రసాదు పాల్గొన్నారు.

వంద పడకల ఆస్పత్రి తీసుకొచ్చాం..



చర్మకారుడితో మాట్లాడుతున్న కమల్ రాజు

మధిర: మధిరకు 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేయించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని జెడ్పీ చైర్మన్, మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజ్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం మధిర పట్టణ అభివృద్ధికి పెద్దపీట వేసిందిన్నారు. మధిర పట్టణంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. అదేవిధంగా సెంటర్ లైటింగ్, మినీ పార్కులు ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు.

ప్రభాకర్‌రెడ్డిపై దాడి దుర్మార్గం

ముఖ్యమంత్రులను మార్చేందుకు మత కలహాలు సృష్టించే దగ్గర నుంచి హత్య రాజకీయాలే కాంగ్రెస్ పార్టీ నైజమని, కొత్తకోట ప్రభాకర్ రెడ్డిపై హత్యా ప్రయత్నం చేయడం దుర్మార్గమని మధిర బీఆర్ఎస్ అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మధిర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభాకర్‌రెడ్డిపై దాడిని నిరసిస్తూ బుధవారం అన్ని మండల కేంద్రాల్లో తహసీల్దార్లకు తమ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇచ్చి నిరసన తెలపుతామన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ పట్టణ అధ్యక్షులు కనుమూరు వెంకటేశ్వరరావు, బిక్కి కృష్ణ ప్రసాద్, శీలం వెంకటరెడ్డి, చిత్తారు నాగేశ్వరరావు, అరిగె శ్రీనివాసరావు, కరివేద సుధాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, దోకుపర్తి సత్యంబాబు, కూనా నరేందర్ రెడ్డి, వైవి అప్పారావు, కటికల సత్యనారాయణరెడ్డి, ఇక్బాల్, బీవీఆర్ తదితరులు పాల్గొన్నారు.

బోనకల్: మండల కేంద్రంలో పలు పార్టీల నుంచి పది కుటుంబాలు జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బానోతు కొండ, మురళి, గుగులోతు శ్రీను, బానోతు పార్వతి తదితరులున్నారు.

చింతకాని: మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమలరాజ్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలోని అయ్యప్ప మందిరంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, సర్పంచ్ తుడుం రాజేష్, ఎంపీటీసీ పెంట్యాల భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల మార్గదర్శకాలను పాటించండి



మాట్లాడుతున్న అశోక్ చక్రవర్తి

సత్తుపల్లిటౌన్: అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తుచా తప్పకుండా పాటించాలని సత్తుపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్‌చక్రవర్తి అన్నారు. సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు మంగళవారం నిర్వహించిన శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్‌లో అన్ని నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సందేహాలు వస్తే వెంటనే సెక్టార్ అధికారులను సంప్రదించాలన్నారు. శిక్షణా తరగతులను ట్రైనీ కలెక్టర్ మయంక్‌సింగ్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్‌ఓ యోగీశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సుజాత, మాస్టర్ ట్రైనర్లు మధుసూదనాచార్యులు, చెన్నకేశవరెడ్డి, ఎ.హరికిరణ్, సుదర్శన్, వి.సత్యం, ఎంపీడీఓ జయరాం పాల్గొన్నారు.

సొమ్మసిల్లిన ఉపాధ్యాయుడు

ఎన్నికల శిక్షణలో ఉన్న వేంసూరు మండలం అడసర్లపాడుకు చెందిన ఉపాధ్యాయుడు కె.లక్ష్మయ్య బాబు లోబీపీతో సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే అతనికి పీహెచ్‌సీ వైద్య సిబ్బంది చికిత్స చేశారు. డయాలసిస్ సేవలు కూడా తీసుకోవాల్సి ఉందని తనను ఎన్నికల విధుల నుంచి తప్పించాలని రిటర్నింగ్ అధికారి విన్నవించారు.

పేదల సంక్షేమమే ధ్యేయం



బీఆర్ఎస్‌లో చేరిన వారితో మదన్‌లాల్

కారేపల్లి: పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయమని, సీఎం కేసీఆర్ సారథ్యంలో ప్రజాసంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట వేస్తుందని మాజీ ఎమ్మెల్యే, వైరా బీఆర్ఎస్ అభ్యర్థి బాణోతు మదన్‌లాల్ అన్నారు. మంగళవారం కారేపల్లి మండలంలోని భాగ్యనగర్ తండా, గుట్టకిందిగుంపు గ్రామాలలో మదన్‌లాల్ సమక్షంలో వివిధ పార్టీల నుంచి సుమారు 100 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ వారికి బీఆర్ఎస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఉన్నం వీరేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్, వైఎస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, హన్మకొండ రమేష్, సర్పంచ్ ఇస్లావత్ సుజాతబన్సిలాల్, నర్సింగ్ శ్రీనివాసరావు, ఉన్నం వీరేందర్, గుగులోతు సక్రు, గౌసుద్దీన్, గౌసు పాషా, అడప పుల్లారావు, జర్పుల రమేష్, వాంకుడోతు సక్రు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను గెలిపించాలని ప్రచారం

ఎర్రుపాలెం: మధిర బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల కమిటీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు, ఎంపీపీ దేవరకొండ శిరీష, జెడ్పీటీసీ శీలం కవిత కోరారు. మంగళవారం మండలంలోని జమలాపురం, భీమవరం, ఎర్రుపాలెం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్లు మూల్పూరి శ్రీనివాసరావు, శెట్టిపల్లి మదన్‌రెడ్డి, సర్పంచ్‌లు మొగిలి అప్పారావు, చెన్నంరాజు పురుషోత్తం,ఎంపీటీసీలు షేక్ మస్తాన్‌వలీ, సగ్గుర్తి కిశోర్, సూరానేని రామకోటేశ్వరరావు, నాయకులు కొండెపాటి సాంబశివరావు, కామిశెట్టి పవన్ కుమార్, ఇనుపనూరు భాస్కర్ దేవరకొండ రవి, గుర్రాల పుల్లారెడ్డి, హుస్సేన్,రాము, పాల్గొన్నారు.

మధిరలో 6న సీపీఎం అభ్యర్థి నామినేషన్

ముదిగొండ: మధిర శాసనసభ నియోజకవర్గ స్థానానికి నవంబర్ 6న సీపీఎం అభ్యర్థి నామినేషన్ వేస్తున్నారని సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. ముదిగొండలోని మచ్చా వీరయ్యభవనంలో పార్టీ కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి వరప్రసాద్, బండి పద్మ, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, వైస్ ఎంపీపీ మంకెన దామోదర్, నాయకులు భాస్కర్‌రావు, రాజు, రవికుమార్, వెంకన్న పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: బీఆర్ఎస్‌తో పొత్తులు కుదరకపోతే మధిర నియోజకవర్గంలో సీపీఎం ఒంటరిగా పోటీ చేస్తుందని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతలచెర్వు కోటేశ్వరరావు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు, సగ్గుర్తి సంజీవరావు, ఆంగోతు హనుమంతరావు, బేతు శ్రీనివాసరావు, నాగుల్‌మీరా, నల్లమోతు హనుమంతరావు, రామిశెట్టి సురేష్, దివ్వెల వీరాంజనేయులు, కుర్రా వెంకట్రామయ్య, వెంకటనారాయణ, గొర్రాజు రాములు,కూడెల్లి నాగేశ్వరరావు, కోటి సుబ్బారెడ్డి, సైదులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.


అవకాశమిస్తే ప్రజాసేవకు అంకితం

సత్తుపల్లి: కాంగ్రెస్ పార్టీ కోసం 23 ఏళ్లుగా ఎన్నో త్యాగాలు చేస్తూ తన భర్త కోటూరి మానవతారాయ్ పార్టీ కోసం పని చేస్తున్నారని, ఈ ఎన్నికల్లో అవకాశం ఇస్తే ప్రజాసేవకు అంకితమవుతామని టీపీసీసీ అధికార ప్రతినిధి కోటూరి మానవతారాయ్ భార్య సుచరితారాయ్ కాంగ్రెస్ పెద్దలకు మంగళవారం లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కుటుంబాన్ని వదిలి నియోజకవర్గంలో రెండేళ్లుగా సుమారు 14వేల గడపలు తిరిగి కాంగ్రెస్ మేనిఫెస్టోను చేరవేశారన్నారు. అంకిత భావంతో పని చేసే తన భర్తను పార్టీ అభ్యర్థిగా ప్రకటించటంలో జాప్యం చేయటం తీవ్రంగా బాధిస్తోందని వాపోయారు.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు నాయకులు అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం ఆమె చిత్రపటాలకు, విగ్రహాలకు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



వైరా: ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



కల్లూరులో..



ఎర్రుపాలెంలో..